# ఆశాజ్యోతి!

రచన:
- శ్రీ చిల్లా సత్యనారాయణ రెడ్డి

అడుగంటిన ఆశలు జీవం పొయ్యలేవు జీవితానికి.

చీకటి పేరుకున్న గదిలో చిక్కు ప్రశ్నల రొదలో ఏమిటి చేస్తున్నావిక్కడ కూచుని.

నిన్ను నమ్ముకున్న లోకం ఏం చూసి ఆనందించాలని అలా దిగులు ముఖం వేసుకున్నావు.

మరీ ధైర్యం కోల్పోయినవాడిలా ఎందుకోయి అలా బాధగా వుంటావు.

నిన్ను నీవే వంచించుకుంటావు.

వద్దు. వద్దు. బ్రతుకు బారెడు ప్రొద్దెక్కనుంది.

ఎక్కడో ఏదో జరిగిందని ఏమూలో ఎవరో ఏమో అనుకున్న మాటలు విని యిలా నిర్దయగా నిన్ను అందరూ వదిలేసారని చింతతో తీసుకుని దిగులుగా బాధపడుతూ కూచుంటావో తప్పు. తప్పు. లే! లే!! లేవోయ్! తమ్ముడూ!! లే!?

నీకొచ్చిన ఆపద లేదు.

నిన్ను మెచ్చని దేముడూ లేడు.

ప్రగతి సోపానాల నలరించతగిన వాడవి; తగుదునమ్మా అంటూ కార్యరంగంలోకివచ్చిన నిన్నెవరు కాదనేది చెప్పు?

యిలా అందరితో పాలలో నీళ్ల మాదిరి కలిసిపోయి హాయిగా నవ్వుతూ ఆనందంగా కాలం గడపవలసింది పోయి కృంగుతూ కుందుతూ యిదేమిటోయ్ ఖర్మ?

చక్కగా వుండటం; సన్మార్గాన మెలగటం మంచి అలవాట్లు.

మంచికి వన్నె తీసుకురా!

మనుగడకి అర్థం తెలుసుకో!

ప్రతి పనీ నువ్వు చెయ్యదలచిందల్లా మంచిగా తోస్తే చేసెయ్యి. నీ ప్రయత్నానికి మరి తిరుగు లేదు. నీ మంచి చెడ్డలు విచారించే వారు యింకోరున్నారులే నీవెనక. భయం లేదు. ఫర్వాలేదు.

ఒకరంటే ఒకరు వింటే ఏం పోయింది నీకు.

ముందుకుంది ముసళ్ళ పండుగ.

మంచిమీద సాధించుకు రాలేకపోయిన వేమున్నాయీ జగతిలో!

దైవంకూడా భక్తసులభుడేలే!

మంచి పనులెప్పుడూ మణుల్లా వెలుగులీనుతూవుంటాయి సద్భావానికి, సత్ప్రియత్నానికీ సర్వేశుడి సంకల్పం ప్రోత్సాహబలం లభిస్తూనే వుంటాయి.

నీ ముందుండవలసిన ప్రపంచం యింకా ముందుకుంది. నీ జీవనం నందనోద్యానవనం కానుంది. మరేదీ నువ్విలా చిరునవ్వుల తరగలు తరలిస్తూ సద్భావనా సంపన్నుడవై దైవ మానవ కార్యాలన్నీ సదుపయోగమైన సరళిలో చెయ్యి.

నీ కార్యానికి తిరుగుండదు మరి.

---

''కథాంజలి''లో వెలువడే కథలన్నీ కేవలము'' కల్పితం. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రమూ భాద్యులుకాదు.

—సంపాదకుడు